

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
21.03.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com









# ప్రజల వద్దకే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- నియోజకవర్గంలో విస్తృత పర్యటనలు
- గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజా సమస్యల వీక్షణ
- ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందన
- అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా అధికారులకు సూచనలు

విశాలభారతి, పాలకుర్తి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గంలో విస్తృత పర్యటనలు చేస్తున్నారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. గురువారం నాడు నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను సందర్శించడంతో పాటు అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని.. పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**తొర్రూరు పట్టణంలో...**

తొర్రూరు పట్టణంలోని పలు వార్డులను మున్సిపల్ అధికారులు, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పనులను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న రోడ్ల వల్ల స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకుని, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గల్లీ గల్లీల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వీక్షించారు. స్థానిక ప్రజలు తాగునీటి సమస్య, డ్రైనేజీ లీకేజీలు, మురుగు కాల్వల నిర్వహణలో లోపాలు తదితర అంశాలను ఎమ్మెల్యేకి వివరించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత మున్సిపల్ అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్శన సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి మా ప్రాధాన్యమే. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలను వేగంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. పనులు నాణ్యతతో, సమయానికి పూర్తయ్యేలా అధికారులపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న రహదారులు, డ్రైనేజీలు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి. నాణ్యతా ప్రమాణాలను పాటించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులను సమయానికి పూర్తి చేయాలి. పట్టణంలో మురుగు కాల్వలు మళ్లీ పూడిపోకుండా ప్రణాళికాబద్ధంగా శుభ్రపరచాలి." అని స్పష్టం చేశారు.. ఈ పర్యటనతో ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే గారికి తెలియజేయడం వల్ల, త్వరలోనే అభివృద్ధి పనులు వేగంగా సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గారు ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కమిషనర్, మాజీ వార్డు కౌన్సిలర్లు, బ్లాక్ మరియు పట్టణ అధ్యక్షులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గారి పర్యటనతో స్థానిక సమస్యలపై అధికారులు చురుగ్గా స్పందించేందుకు సిద్ధమయ్యారు..



**శ్రీరామనవమి కల్యాణోత్సవ పోస్టర్ ఆవిష్కరణ..**

వాల్మీడి శ్రీరామనవమి కల్యాణ మహోత్సవ పోస్టర్ ని అధికారులతో కలిసి ఆవిష్కరించి కళ్యాణమహోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. పాలకుర్తి మండలంలోని వాల్మీడి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా జరగబోయే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి తగిన ఏర్పాట్లను సమీక్షించేందుకు పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అధికారులు, రెవెన్యూ, పోలీస్, గ్రామపంచాయతీ, విద్యుత్, ఆరోగ్య శాఖల అధికారులు, భక్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. వాల్మీడి శ్రీ సీతారాముల కల్యాణం ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. వేలాది మంది భక్తులు హాజరయ్యే ఈ మహోత్సవాన్ని ఎంతగానో ప్రత్యేకంగా నిర్వహించాలి అని అన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయం పరిసరాలను శుభ్రంగా ఉంచాలి. తాగునీరు, పారిశుధ్యం, శిబిరాలు, వాలింటర్లను అందుబాటులో ఉంచాలి అని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. పోలీసు శాఖ మరింత విజిలెంట్‌గా ఉండాలి అని తెలిపారు. విద్యుత్ శాఖ ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి, ఆలయ ప్రాంగణాన్ని అందంగా విద్యుద్దీపాలతో అలంకరించాలి" అని ఆదేశించారు. ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కల్యాణాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలి" అని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆలయ అధికారులు, అర్చకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మండల నాయకులు, భక్తులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎమ్మెల్యే గారు అందరి సూచనలు స్వీకరించి, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**అమృత్ పైప్‌లైన్ పనుల పరిశీలన**

తొర్రూరు పట్టణ అభివృద్ధిలో భాగంగా



మున్సిపల్ అధికారులతో కలిసి పలు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. హరిపిరాల రోడ్డులో అమృత్ పైప్‌లైన్ పనుల పురోగతిని తనిఖీ చేసి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలోని తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ పైప్‌లైన్ ఎంతో కీలకమని, నిర్దేశిత గడువులోనే పనులు పూర్తి చేయాలని సూచించారు. తొర్రూరు పట్టణంలోని పెద్దచేరువ వద్ద మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం TUFIDC నిధుల ద్వారా రూ.5 కోట్లు మంజూరు చేసిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ప్రాజెక్టు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణంతో ప్రజలకు విశ్రాంతి కోసం ఒక అందమైన విహార స్థలం లభిస్తుంది. పర్యాటక అభివృద్ధి, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, గ్రీనరీతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తాయి అని అన్నారు. ఎమ్మెల్యే గారు పనుల నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను వేగంగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెరువు పరిసరాలను అభివృద్ధి చేసి, వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరీ ఏర్పాటుతో ప్రజలకు సౌకర్యాలను అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధి కోసం మరిన్ని పనులను తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు తెలిపారు.



**పాలకుర్తిలో ఘనంగా ఠాణు నాయక్ 75వ వర్ధంతి వేడుకలు**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఠాణు నాయక్ గారి 75వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. ఠాణు నాయక్ గారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతో కీలకపాత్ర పోషించారు. గడ్డు పరిస్థితుల్లోనూ ప్రజల హక్కుల కోసం పోరాడారు" అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం కోసం ఆయన చేసిన త్యాగం, నాయకత్వం స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు మనం కృషి చేయాలి" అని అన్నారు. ఠాణు నాయక్ గారి సేవలను గౌరవిస్తూ, తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి" అని తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ఠాణు నాయక్ గారి నాయకత్వం, ప్రజాసేవ ఆయన చూపిన మార్గంలో నడిచి, సమాజ హితం కోసం పని చేయడం మన బాధ్యత" అని అన్నారు. తెలంగాణ ఉద్యమ త్యాగాలను గుర్తు చేసుకుంటూ, రాబోయే తరాలకు ఆయన గురించి అవగాహన కల్పించాలి" అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. టాను నాయక్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..

**బాధిత కుటుంబాలకు ఝాన్సీరెడ్డి పరామర్శ..**

పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు.. పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలను సందర్శించి, ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులను పరామర్శించారు. ఎల్లమ్మ గడ్డ తండ గ్రామంలో గుగులోత్ పూలమ్మ మరణించడంతో, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, తగిన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విష్ణుపురం గ్రామంలో గ్రామ సిబ్బంది ఈరెంటీ యాకయ్య ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని కలిసి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు. అదే గ్రామంలో మాజీ ఎంపీటీసీ బుర్క ఎల్లమ్మ భర్త మరణించడంతో, ఆమెను ప్రత్యేకంగా పరామర్శించి, ఆమె కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం మన బాధ్యత. బాధిత కుటుంబాలను ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తాం" అన్నారు. సామాజిక సేవ నా ప్రధాన లక్ష్యం. ఎలాంటి అవసరమైనా ప్రజలు నన్ను ఎప్పుడైనా సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళా నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు. పరామర్శించిన కుటుంబాలు ఎమ్మెల్యే ఇంచార్జ్ గారి స్పందనపై కృతజ్ఞతలు తెలిపారు.

**మదర్సాలో విద్యార్థులకు బట్టలు పంపిణీ..**

పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రంజాన్ పండుగ సందర్భంగా మదర్సా విద్యార్థులకు మాజీ జడ్పీ కో అప్షన్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు ఎండి మదర్ గారు అందజేసిన బట్టలు స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు, నియోజకవర్గ ఇన్చార్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గార్ల చేతులమీదుగా అందజేశారు. పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు.. రంజాన్ పండుగ సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మదర్సా పాఠశాలలో చదువుకుంటున్న 25 మంది విద్యార్థులకు కొత్త బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మద్రాసా విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. వేద పాఠశాలలో మరియు మద్రాస పాఠశాలలో విద్యను అభ్యసించే పిల్లలు మన సంస్కృతిని, సంప్రదాయాలను కొనసాగించేందుకు కీలకంగా ఉంటారు. మనం వారిని కాపాడుకుంటే, భవిష్యత్తులో వారు సమాజాన్ని కాపాడగలుగుతారు అని అన్నారు.. ప్రతి విద్యార్థి చదువుకు సమాన అవకాశాలు లభించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తోంది అని తెలిపారు. విద్యార్థులకు మంచి బవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి, ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని, మరిన్ని సహాయ కార్యక్రమాలు చేపట్టాలని స్థానికులు కోరారు.. ఈ సందర్భంగా శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. సామాజిక సేవలో భాగంగా అన్ని వర్గాలకు మద్దతు అందించేందుకు తాము ముందుండి పనిచేస్తామని చెప్పారు. పాలకుర్తిలో విద్య, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామనే సంకల్పంతో ఉన్నాం" అని అన్నారు.. పేద విద్యార్థులకు బట్టలు అందజేసిన Md.మదార్ గారిని అభినందించారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు అధ్యక్షులు, మండల నాయకులు, మద్రాసా అధ్యాపకులు, మైనారిటీ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెద్దవంగర పాఠశాలలో వంట సామగ్రి పంపిణీ..**

పెద్దవంగర మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వంట సామగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని, పాఠశాలకు వంట సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. మొత్తం మహబూబాబాద్ జిల్లాలోని 557 ప్రభుత్వ పాఠశాలలకు రూ. 75 లక్షల విలువైన వంట సామగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పెద్దవంగర మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈ సామగ్రిని అందజేసినట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలోనే ఈ వంట సామగ్రిని పంపిణీ చేయనున్నట్లు




తెలిపారు. ఈ చర్యల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన భోజన సదుపాయం లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే గారి చర్యలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల బృందం, మండల పార్టీ నాయకులు, యువజన నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

**తొర్రూరు మండల అధ్యక్షుడు సంతోష్ కుటుంబానికి పరామర్శ..**

తొర్రూరు మండలంలోని హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తండ్రి సుంచు రాములు ఇటీవల మృతిచెందడంతో, పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి గారు వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు రాములు గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చుంచు సంతోష్ గారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. సుంచు రాములు గారు ఒక మంచిమనిషిగా, కుటుంబానికి భరోసాగా నిలిచారు. ఆయన మృతి కుటుంబానికి తీరని లోటు" అని అన్నారు. ఈ బాధను భరించే శక్తిని భగవంతుడు కుటుంబానికి ఇవ్వాలని కోరుకుంటున్నాను. మీ కుటుంబానికి అండగా ఉంటాను" అని పేర్కొన్నారు.. ప్రమాదకాలంలో, కష్ట సమయాల్లో ప్రజలకు అండగా ఉండటమే నిజమైన ప్రజా సేవ" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మండల నేతలు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామస్థులు ఎమ్మెల్యే గారి పరామర్శకు కృతజ్ఞతలు తెలిపారు. పరామర్శ అనంతరం ఎమ్మెల్యే గారు గ్రామస్థులతో కూడా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు..